రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనాలి

● ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ

తిరుమలగిరి(సాగర్), నవంబర్ 20: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించడంతో పాటు ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని ఎమ్మెల్సీ ఎంసీ. కోటిరెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం మండలంలోని బోయగూడెం, రాజవరం గ్రామాల్లో కొత్తపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైస్ మిల్లర్లు సైతం రైతులకు మద్దతు ధర అందించి ఆదుకోవాలన్నారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కాంటాలు వేసి మిల్లులకు తరలించాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రిక్కల మధుసూదన్‌రెడ్డి, వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు సత్యం, దేశబాలూనాయక్, నాయకులు బీవీ.రమణ రాజు, నాగేండ్ల వెంకట్‌రెడ్డి, నెమలి కృష్ణారెడ్డి, పోలెపల్లి అంజి, భిక్షనాయక్, శంకర్‌నాయక్, కృష్ణప్రసాద్, లింగారెడ్డి, పల్లేటి భిక్షం, కూన్‌రెడ్డి లింగారెడ్డి, తెనాలి సాయిరాం, చల్లా కోటేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి

● డీఎస్పీ శివరాంరెడ్డి

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఎస్పీ, అధికారులు

నీలగిరి, నవంబర్ 20 : ర్యాగింగ్ విషసంస్కృతికి విద్యార్థులు దూరంగా ఉండాలని డీఎస్పీ కొలను శివరాంరెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాలలో బుధవారం యాంటి ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటి విద్యార్థులను ర్యాగింగ్ పేరుతో వేధింపులకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ర్యాగింగ్‌కు పాల్పడే వారికి ప్రోహిబిషన్ ర్యాగింగ్ యాక్ట్ 1997 ప్రకారం 6 నెలల నుంచి 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందన్నారు. క వ్యక్తిని అవమానించడం, భయపెట్టడం, వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించడం, కొట్టడం వంటివి ర్యాగింగ్ చట్టంలోకి వస్తాయన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని, దాంతో విద్యార్థుల జీవితం నాశనమవుతుందని హెచ్చరించారు. ర్యాంగింగ్ భూతాన్ని కళాశాల నుంచి తరిమేయాలని పిలుపునిచ్చారు. ఎవరైనా ర్యాగింగ్‌కి పాల్పడితే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో గానీ, డయల్ 100కు గానీ సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవాణి, వైస్ ప్రిన్సిపాల్ రామచంద్రు, రాధాకృష్ణ, డాక్టర్ శివకుమార్, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, టూటౌన్ ఎస్ఐ నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

పెద్దవూర, నవంబర్ 20: మండల కేంద్రంలో మినీ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులకు ఎంఈఓ తరి రాము ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇంద్రశీలరాణి, ఉపాధ్యాయులు జ్యోతి, విమల, బుజ్జి, కుమారి, మౌనిక పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client, Mr. Aroori Mahesh, this notice is hereby given to the general public that my client is the owner of the property being House bearing Municipal Door No. 1-302/1, PTIN No. 1234104118, within the Survey No. 638, inside Residential Zone, comprising total area as per Plan 128.88 Sq. Yds=107.76 Sq. Mtrs., within the Plinth area 100 Sft, with Roof of RCC., age of the House 4 Years., situated at Sanjeeva Nagar, Chityal Village and Mandal, Nalgonda District, within the Local Limits Town Municipality Chityal, within the Registration District and Sub-District Nalgonda having acquired the same vide Registered Release Deed of Joint Rights bearing Doc. No. 9774/2024 dated 21-06-2024 executed by Arrori Srinivasu & Nakka Usharani.

It is informed to the general public that my client, has lost/misplaced the original link document of the property i.e Regd. Sale Deed bearing Doc. No. 15200/2012 dated 11-10-2012 in favour of Maarka Narsimha executed by Thati Shankar and the same is not available in original with my client.

It is further informed that, any person who has found or who finds the above mentioned Original Title Deeds, may return the same by way of registered post to the address given below or inform the undersigned by telephone, any person(s) having any objections, claims, right, lien, title over the said property may please contact the under signed within 15 days from the date of publication of this notice with relevant documents in support of their claim.

Sd/- **SRIRAM REGANI**
Advocate
Flat no # 307, MNK'S Vittal's Central Court, New Bhoiguda, Secunderabad, PIN Code # 500003.

ప్రకటన

నా క్లయింటు అయిన తుంగతుర్తి శివ కుమార్, తండ్రి ధనుంజయ చారీ, వయసు: 31 సం., నివాసం H.No. 6-8-288, హనుమాన్ నగర్, నల్గొండ టౌన్ & జిల్లా గారు ఇచ్చు ప్రకటన ఏమనగా నేను కొనుగోలు చేసినటువంటి ఇంటి యొక్క ఒరిజినల్ దస్తావేజు నెం.1971/2023, దాని యొక్క లింకు దస్తావేజు నెం. 1459/1985, dated: 22-04-1985, SRO-Nalgonda ద్వారా సంక్రమించినది. ఇట్టి లింకు దస్తావేజు ఇంటి నుండి జిరాక్స్ షాప్‌కి వెళుచుండగా మార్గ మధ్యములో పోయినది ఇట్టి విషయమై నల్గొండ టౌన్ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు సమోదు చేసినారు సదరు ఆస్తి యొక్క వివరములు ఇంటి నం. 6-8-172/3, ప్లాట్ నం. 41, సర్వే నం. 1301, విస్తీర్ణం 150.00 చదరపు గజములు = 125.4 చదరపు మీటర్లు వార్డ్ నం.6, బ్లాక్ నం.8, హనుమాన్ నగర్, నల్గొండ టౌన్ & జిల్లా సదరు ఆస్తి యొక్క హద్దులు ఉత్తరం: ఇతరుల ప్లాట్, దక్షిణం: 20.00 వైడ్ రోడ్డు, తూర్పు: శ్రీరాములు ఇల్లు, పడమర: వి. పురుషోత్తమ ఇల్లు. ప్లాట్ నం. 41/A, ఎవ్వరైనను పై దస్తావేజులు దొరికినచో నా క్లయింటుకు తిరిగి ఇవ్వగలరు. ఇట్టి విషయంపై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంతరములున్నచో తగిన ఆధారములతో (7) వారం రోజులలో ఈ క్రింద తెలిపిన అడ్రస్‌లో సంప్రదించగలరు.

Dt: 20-11-2024, నల్గొండ.

సం/- **నాంపల్లి చంద్రశేఖర్** న్యాయవాది & నోటరీ
ఇ.నెం. 6-2-439/1, శ్రీనగర్ కాలనీ, నల్గొండ-508001. తెలంగాణ. Cell: 9440422393

పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పరామర్శ

కొండమల్లేపల్లి, నవంబర్ 20 : మండంలోని వర్ధమానిగూడేనికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రావుల ఎల్లయ్య బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ గ్రామానికి వెళ్లి ఎల్లయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అయన వెంట బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు రమావత్ తులసీరాంనాయక్, నాయకులు పిల్లి పరమేశ్, నేనావత్ శంకర్‌నాయక్, ఎటెల్లి రాంబాబు, వెంకన్న, అమర్‌సింగ్ ఉన్నారు.

మాల్ : చింపల్లి మండలం ఘడియగౌరారం బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జక్కుల వెంకటయ్య తల్లి జంగమ్మ బుధవారం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ గ్రామానికి వెళ్లి జంగమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట రమావత్ తులసీరామ్, వరకుప్పల వెంకట్రాములు, శ్రీనివాస్, అర్జున్, చిన్న జంగయ్య, రాజశేఖర్ ఉన్నారు.

ఎన్‌జీ కళాశాల పీజీ కోర్సుల్లో 25న స్పాట్ అడ్మిషన్లు

రామగిరి, నవంబర్ 20 : నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో సీపీగెట్-2024తో భర్తీ కాని సీట్ల కోసం ఈ నెల 25న స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సీపీగేట్ రాసిన వారు, రాయని వారు కూడా స్పాట్ అడ్మిషన్లకు హాజరు కావచ్చని పేర్కొన్నారు. అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆయా కోర్సుల ఫీజులను అడ్మిషన్ రోజు చెల్లించాలల్సి ఉంటుందని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME

★I, VENKAT REDDY KAKURALA, R/o. 4-83, Kothagudem, Madugulapalli, Nalgonda-508 374, TS. Changed My Name as VENKAT REDDY KAKULARAPU, S/o. Mutha Reddy Kakularapu. NT-326804

★I, MUTHA REDDY KAKURALA, R/o. 4-83, Kothagudem, Madugulapalli, Nalgonda-508 374, TS. Changed My Name as MUTHA REDDY KAKULARAPU, S/o. Anthi Reddy Kakularapu. NT-326804

★I, LAXMAMMA KAKURALA, R/o. 4-83, Kothagudem, Madugulapalli, Nalgonda-508 374, TS. Changed My Name as LAXMAMMA KAKULARAPU, W/o. Mutha Reddy Kakularapu. NT-326804

★I, DEEPTHI KAKURALA, R/o. 4-83, Kothagudem, Madugulapalli, Nalgonda-508 374, TS. Changed My Name as DEEPTHI KAKULARAPU, W/o. Venkat Reddy Kakularapu. NT-326804

INDUSIND BANK
CFD LIGHT COMMERCIAL VEHICLE FOR SALE
Ashok Leyland
Bada Dost I4 LS FSD BS VI
Model 2024
TG29T0248
Cell No. 9848816816
D No.797, 1st Floor, Bharath Reddy Complex, Opp: MRO Office, Main Road, Kodad-508206

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899. NT-338964-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్గొండ.
నల్గొండ: 9182777626 | నల్గొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777100 | కొత్తగూడెం: 9182777638

వలస కార్మికులకు ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేయాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

నకిరేకల్ : ఆస్పత్రిలో రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్ త్రిపాఠి

నకిరేకల్, నవంబర్ 20 : ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చే కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం నకిరేకల్ ప్రభుత్వ ఆస్పత్రిని ఆమె తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని క్యాజువాలిటీని సందర్శించి, రికార్డులు పరిశీలించారు. ఇన్‌పేషంట్లు, అవుట్ పేషంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. లేబర్ రూంను పరిశీలించి ప్రసవాల పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుంచి వచ్చి నకిరేకల్ పరిసర ప్రాంతాల్లోని కంపెనీలలో పనిచేస్తున్న కార్మికుల కోసం వచ్చేవారం వైద్య శిబిరం ఏర్పాటుచేయాలని, ఈ శిబిరంలో అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని వైద్యులను ఆదేశించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఆస్పత్రి భవనాన్ని పరిశీలించారు. భవన నిర్మాణాన్ని వేగవంతం చేసి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆమె వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ శోభారాణి, తాసీల్దార్ జమీరోద్దీన్, వైద్య సిబ్బంది ఉన్నారు.

సర్వే డేటాను గోప్యంగా ఉంచాలి

నీలగిరి : సమగ్ర కుటుంబ సర్వేలో సేకరించిన డేటాను అత్యంత గోప్యంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి డేటా ఎంట్రీ ఆపరేటర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన డేటా ఎంట్రీ అపరేటర్ల శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఒకవేళ ఎవరైనా వివరాలు బయటకు వెల్లడించినా, దుర్వినియోగం చేసినా సీఆర్‌పీసీ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఓ వెంకటేశ్వర్లు, ఈడీఎం దుర్గాప్రసాద్ పాన్నారు.

విజయోత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

ఈ నెల 22న ఎన్జీ కళాశాల మైదానంలో జరిగే ప్రజాపాలన విజయోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ సూచించారు. తన చాంబర్‌లో అధికారులతో నిరర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. 23న జరగాల్సిన ఉత్సవాలను ఒకరోజు ముందుగానే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

జాతీయ సైన్స్ ఉత్సవాలకు కట్టంగూర్ ఉపాధ్యాయుడు

రెడ్డిపల్లి సైదులు

కట్టంగూర్, నవంబర్ 20 : మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు రెడ్డిపల్లి సైదులు జాతీయ సైన్స్ ఉత్సవాలకు ఎంపికయ్యాడు. భారత విజ్ఞాన శాస్త్ర సాంకేతిక, భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 30 నుంచి డిసెంబర్ 3 వరకు అస్సాంలోని గుహటీ ఐఐటీలో జరుగనున్న ఉత్సవాల్లో సైదులు పాల్గొనున్నారు. ప్రస్తుతం సైదులు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఐఎస్ఎఫ్ 2024 నుంచి ఆహ్వా నం రావడం సంతోషంగా ఉందన్నారు.

సీపీఎం మండల కార్యదర్శిగా సైదులు

పెంజర్ల సైదులు

కట్టంగూర్, నవంబర్ 20 : సీపీఎం మండల కార్యదర్శిగా పెంజర్ల సైదులు మూడోసారి ఎన్నికయ్యారు. బుధవారం మండలంలోని ఇస్మాయిలల్ పల్లిలో జరిగిన పార్టీ మండల మహాసభలో పార్టీ మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులుగా యన్న నర్సిరెడ్డి, ఇటికాల సురేందర్, చిలుముల రామస్వామి, మురారి మోహన్, కొండూరు సత్తయ్య, పందుల లింగయ్య, కట్ట బక్కయ్య, ఊట్కూరి యాదయ్య, జాల రమేశ్, సతీశ్‌కుమార్, గడగోజు రవీంద్రాచారి, గుడుగుంట్ల రామకృష్ణ, దండెంపల్లి శ్రీనివాస్, మార సైదులు, ఊట్కూరి సునీత, జాల ఆంజనేయులు, చిలుకూరి సైదులు, కారింగ్ రమేశ్ ఎన్నికయ్యారు.

తిమ్మాపురం వాసికి ఓయూ డాక్టరేట్

ఇసురాజు సైదులు

హాలియా, నవంబర్ 20 : అనుముల మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన ఇసురాజు సైదులుయాదవ్ ఉస్మానియా యూన్సివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. 'తెలంగాణ నవలలు, వస్తు వైవిధ్యం' అనే అంశంపై ప్రొఫెసర్ మనుమాసస్వామి పర్యవేక్షణలో ఆయన పరిశోధన చేసి ఓయూ తెలుగుశాఖ అధ్యక్షుడు ప్రొఫెసర్ కమలాకర శర్మ ఆధ్వర్యంలో వర్సిటీకి సమర్పించారు. సైదులు ప్రస్తుతం యాదాద్రి జిల్లా దాచారం జడ్పీహెచ్ఎస్‌లో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. పీహెచ్‌డీ పట్టా పొందిన సైదులును కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, స్నేహితులు అభినందించారు.

నేడు మండలస్థాయి చెకుముకి సైన్స్ సంబురాలు

మిర్యాలగూడటౌన్, నవంబర్20: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం జిల్లా వ్యాప్తంగా మండలస్థాయి చెకుముకి సంబురాలు నిర్వహించనున్నట్లు వేదిక జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సుదర్శన్, రాఫెల్ తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన ముగ్గురు విద్యార్థులను జిల్లా స్థాయికి, అక్కడ విజేతలను రాష్ట్రస్థాయి పంపించనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9848828288, 9908290911 నంబర్లను సంప్రదించాలని కోరారు. వారి వెంట రాష్ట్ర కమిటీ సభ్యులు కోలా శ్రీనివాస్, జిల్లా కోశాధికారి ఉస్మాన్ అలీ, నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 20 : మండలంలోని గూడూరు క్యాంపునకు చెందిన చిత్ర కళాకారుడు ధరావత్ కళ్యాణ్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. దాంతో అతడి చికిత్స కోసం మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఆర్టిస్టులు సంఘం రూ.12 వేలు అందించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చక్రపరుషరాం, సభ్యులు శ్రీను, చంటి, వంశీ పాల్గొన్నారు.

గిరిజన సంఘం నాయకుల ముందస్తు అరెస్ట్

మిర్యాలగూడ, తిరుమలగిరి(సాగర్) పోలీసులు అరెస్ట్ చేసిన గిరిజన సంఘం నాయకులు

తిరుమలగిరి(సాగర్), నవంబర్ 20: లగచర్ల ఫార్మా బాధితులకు అండగా నిలిచేందుకు వెళ్తున్న ఎల్‌హెచ్‌పీఎస్, గిరిజన సంఘం నాయకులను బుధవారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ధరావత్ హరినాయక్ మాట్లాడుతూ ఫార్మా బాధితులకు అండగా నిలిస్తున్న వారిని నిర్బంధించడం దారుణమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీలపై దమనకాండ ఆపాలని డిమాండ్ చేశారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో శంకర్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, రమేశ్‌నాయక్ ఉన్నారు.

గిరిజన విద్యార్థి సంఘం నాయకులు

మిర్యాలగూడ : లగచర్లకు వెళ్తున్న గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి ధీరావత్ కోట్యానాయక్‌ను మంగళవారం రూరల్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే లగచర్ల బాధితులకు న్యాయం చేయాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో నాయకులు రవీందర్‌నాయక్, రాజునాయక్, వెంకటేశ్‌నాయక్, రామారావునాయక్ ఉన్నారు.

సేవాలాల్ సేన నాయకులు

దామరచర్ల : లగచర్ల బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న సేవాలాల్ సేన రాష్ట్ర నాయకుడు మోహన్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు ప్రకాష్‌నాయక్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్ని నిర్బంధాలు, అరెస్ట్‌లు చేసినా లగచర్ల బాధితులకు అండగా ఉంటామన్నారు.

చందంపేట : రాష్ట్ర గిరిజన సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు జర్పుల లోక్యనాయక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లగచర్ల ఘటనలో గిరిజనుల్లో మనోధైర్యం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుంటే అరెస్ట్ చేయడం దారుణమన్నారు.

దివ్యాంగులకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలి

కలెక్టరేట్ ఎదుట వికలాంగుల దీక్షలో మాట్లాడుతున్న రాంబాబు

నల్లగొండ, నవంబర్ 20: స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేయాలని వీహెచ్‌పీఎస్ జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ అందె రాంబాబు డిమాండ్ చేశారు. దివ్యాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ దివ్యాంగుల పోరాట సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం మూడో రోజు కొనసాగాయి. దీక్షలకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. దివ్యాంగుల పింఛన్‌ను రూ.6వేలకు పెంచాలని కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్త వెంకన్నయాదవ్, వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రెడ్డిమస్ ఇందిర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరిక శ్రీనివాస్, గుద్దేటి సైదులు, వెంకటాచారి, పెరిక శ్రీనివాస్, ముద్దం నర్సింహగౌడ్, కొమ్ము హరి, కసిరెడ్డి చైతన్యారెడ్డి, తగుళ్ల వెంకన్న, సైదులు, శంకర్, నగేశ్ పాల్గొన్నారు.

ఆలోచింప జేసిన వేస్ట్ టు హెల్త్ ప్రదర్శన

విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలిస్తున్న డీఈఓ భిక్షపతి

రామగిరి, నవంబర్ 20: కేంద్ర పర్యావరణ, అడవుల మంత్రిత్వ శాఖ, జాతీయ హరితదళాలు(హైదరాబాద్) సంయుక్తంగా బుధవారం నల్లగొండలోని డైట్‌లో నిర్వహించిన 'వేస్ట్ టు హెల్త్' జిల్లా స్థాయి ప్రదర్శన ఆలోచింపజేసింది. డీఈఓ బి.భిక్షపతి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో దాగిఉన్న సామర్థ్యాన్ని ఉపాధ్యాయులు గుర్తించి వారిని ఆయా రంగాల్లో ప్రోత్సహించాలన్నారు. అనంతరం ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులకు నగదు, ప్రసంశాపత్రం అందించారు. కేజీబీవీ(తిప్పరి)కి ప్రథమ బహుమతి, కేజీబీవీ(చందంపేట)కు రెండో బహుమతి, జడ్పీహైస్కూల్(కేశరాజుపల్లి)కి తృతీయ బహుమతి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల(బాలికలు) రామగిరి నల్లగొండ, జడ్పీహైస్కూల్ దోరేపల్లికి కన్సోలేషన్ బహుమతులు గెలుచుకున్నాయి. జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ ఎం.రాజశేఖర్, సమగ్రశిక్ష సెక్టోరియల్ అధికారి రామచంద్రయ్య, పర్యావరణ వేత్త మిట్టపల్లి సురేశ్ గుప్త, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైన్ షాపుల్లో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న సీఐ ధనుంజయ

గుర్రంపోడు/కొండమల్లేపల్లి, నవంబర్ 20: వైన్ షాపుల్లో దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. సీఐ ధనుంజయ తెలిపిన వివరాల ప్రకారం.. అక్టోబర్ 12న గుర్రంపోడులోని ఆదిత్య వైన్ షాపులోంచి గుర్తు తెలియని వ్యక్తులు రూ.10లక్షలు ఎత్తుకెళ్లినట్లు షాపు యజమాని నరసింహారావు ఫిర్యాదు చేశాడు. దాంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నల్లగొండ సీసీఎస్ పోలీసులు, కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరుజిల్లా కొవ్వూరు మండలం చెరువుకట్ట గ్రామానికి చెందిన బిస్తూ రమేశ్ దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించారు. బుధవారం అతను కొండమల్లేపల్లి బస్టాండ్ ఆవరణలో ఉండగా పట్టుకొని విచారించారు. ఇప్పటి వరకు సుమారు 20 వైన్ షాపుల్లో దొంగతనాలకు పాల్పడినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. అతడి నుంచి రూ.1.85 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. అతడిని రిమాండ్‌కు పంపించినట్లు సీఐ తెలిపారు. కేసు ఛేదించిన సీసీఎస్ సీఐ నర్సయ్య, కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ, గుర్రంపోడు పోలీసులను ఎస్పీ అభినందించారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

కేతేపల్లి, నవంబర్ 20 : విద్యుదాఘాతంతో మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని ఇనుపాముల గ్రామంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎస్ఐ శివతేజ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మాచర్ల లింగమ్మ (70) ఇంట్లోని నీటి సంపు వద్ద బట్టలు ఉతుకుతుండగా సంపులోని మోటరు వైర్లు బట్టలకు అంటుకోగా విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందింది. బుధవారం మృతురాలి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ తెలిపారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయం అభివృద్ధికి కృషి

● అదనపు కలెక్టర్ శ్రీనివాస్

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తున్న అదనపు కలెక్టర్

రామగిరి, నవంబర్ 20: జిల్లా కేంద్రంలోని గ్రంథాలయానికి కొత్త భవనం నిర్మాణానికి కృషి చేస్తానని అదనపు కలెక్టర్, జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌చార్జి జె.శ్రీనివాస్ అన్నారు. ఈ నెల 14 నుంచి 19 వరకు నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా వివిధ అంశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రంథాలయం అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రతీక్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ మాజీ చైర్మన్ జిల్లా మార్కండేయులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గాదె వినోద్‌రెడ్డి, ప్రతీక్ ఫౌండేషన్ సీఈఓ ఎంవీ గోనారెడ్డి, గ్రంథాలయ సంస్థ కార్యదర్